teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 295 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 8 మార్చి 2025 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


## పలు పరీక్షల ఫలితాలు విడుదల చేయనున్న టిజీపీఎస్సీ




తెలంగాణ బ్యూరో, మార్చ్ 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఉద్యోగ పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురు చూస్తున్న వారికి భారీ శుభవార్త. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పలు కీలక పరీక్షల ఫలితాలు విడుదల చేయనున్నట్టు ప్రకటన జారీ చేసింది. మార్చ్ 10 నుంచి గ్రూప్స్ పరీక్షల రిజల్ట్స్ షెడ్యూల్ విడుదల చేసింది. ముందుగా మార్చ్ 10న గ్రూప్ 1 ఫలితాలు విడుదల చేస్తామని వెల్లడించింది. మార్చ్ 11న గ్రూప్ 2 పరీక్షల జనరల్ ర్యాంకింగ్స్, మార్చ్ 14న గ్రూప్ 3 పరీక్షల జనరల్ ర్యాంకింగ్స్ ను విడుదల చేయనుంది. అలాగే

మిగతా 2 లో



# గ్రామ స్థాయి రెవెన్యూ వ్యవస్థ పునరుద్ధరణ

వీఆర్వోలకు బదులు గ్రామ పరిపాలన అధికారులు

## 10,954 గ్రామ పరిపాలన అధికారి పోస్టులకు ఆమోదం

### కొత్తగా 361 పోస్టులు మంజూరు

### హర్షం వ్యక్తం చేస్తున్నట్లు డిప్యూటీ కలెక్టర్ల సంఘాలు

గ్రామ స్థాయి రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు పలువురు నాయకులు ప్రకటించినట్లుగానే గురువారం మంత్రిమండలి 10,954 గ్రామ పరిపాలన అధికారి (జీపీవో) పోస్టులకు ఆమోదముద్ర వేసింది. 2016 నుంచి రాష్ట్రంలో కొత్త మండలాలు, రెవెన్యూ డివిజన్లను అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇన్‌ఛార్జి పోస్టులతో నడుస్తున్న ఆ కార్యాలయాల్లో నియమించేందుకు కొత్తగా 361 పోస్టులను సర్కారు తాజాగా మంజూరు చేసింది.



# తెలంగాణలో మండిపోతున్న ఎండలు

## మార్చి తొలి వారం నుంచి పెరుగుతున్న ఎండ తీవ్రత

### కొన్ని జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ

### హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడి



తెలంగాణ బ్యూరో, మార్చి 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే ఎండలు మండిపోతున్నాయి. ఫిబ్రవరి నెల చివరి నుంచే గరిష్ఠ ఉష్ణోగ్రతలు నలభై డిగ్రీలకు చేరుకున్నాయి. దక్షిణ, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో మార్చి తొలి వారం నుంచి ఎండ తీవ్రత అధికంగా ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు పేర్కొంది. మార్చి నెల చివరి రెండు వారాల్లో ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో పాటు వడగాల్పులు వీస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు ఎండ తీవ్రత అధికంగా ఉ ంటుంది కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. రాష్ట్రంలో పలుచోట్ల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వాతావరణశాఖ తెలిపింది. బుధ, గురువారాల్లో ఉష్ణోగ్రతలు

మిగతా 2 లో

# ఆన్లైన్‌లో అందుబాటులోకి పదవ తరగతి హాల్టికెట్లు

## మార్చి 21న పప్రారంభంకానున్న పదవ తరగతి పరీక్షలు

తెలంగాణ బ్యూరో, మార్చ్ 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని పదో తరగతి విద్యార్థులకు గుడ్‌న్యూస్. ఈ ఏడాది (2025) పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు శుక్రవారం నుంచి తమ హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ నెల (మార్చి) 21వ తేదీ నుంచి పదో తరగతి బోర్డ్ ఎగ్జామ్స్ ప్రారంభం కానున్న విషయం

మిగతా 2 లో





02

## ఐటీ హైదరాబాద్‌తో కేంద్ర బొగ్గుగనుల శాఖ ఒప్పందం

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సమక్షంలో ఎంవోయూ



కేంద్రం వద్ద ఉన్న రాష్ట్ర సమస్యలపై

## సర్కార్ ఫోకస్

అన్ని పార్టీల ఎంపీలతో సమావేశం నిర్వహించాలని నిర్ణయం

హైదరాబాద్, మార్చ్ 07 (తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం వద్ద రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి అన్ని పార్టీల ఎంపీలతో సమావేశం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ఈరోజు

మిగతా 2 లో



## బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు నిర్ణయం

లక్షలాది కార్యకర్తలతో భారీ బహిరంగ సభ

హైదరాబాద్, మార్చ్ 07 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. లక్షలాది మందితో వరంగల్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు నిర్వహించాలని నిర్ణయించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక, బీఆర్ఎస్ ప్లీనరీ మీటింగ్, పార్టీ బహిరంగ సభకు సంబంధించిన

మిగతా 2 లో

## అన్ని రంగాల్లో మహిళలకు ప్రాధాన్యత

పెట్రోల్ పంపులు, అద్దె బస్సులు మహిళా సంఘాలకు కేటాయిస్తున్నాం

రాష్ట్ర మంత్రి సీతక్క వెల్లడి



హైదరాబాద్, మార్చ్ 07 (తీన్మార్ న్యూస్): అన్ని రంగాల్లో మహిళలకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. పెట్రోల్ పంపులు, ఆర్టీసీ అద్దె బస్సులను మహిళా సంఘాలకు కేటాయిస్తున్నామని

మిగతా 2 లో



## కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

టీ హబ్ కొత్త సీఈవోగా కవికృత్

02




02

## హైదరాబాద్ నగర వాసులకు జీహెచ్ఎంసీ శుభవార్త

ఆస్తి పన్ను చెల్లింపులో వడ్డీపై 90 శాతం డిస్కౌంట్

## తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్ న్యూస్


ఉద్యోగులకు 2.5 శాతం డీఏపై ప్రకటన

రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్, మార్చి 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఆర్టీసీ ఉ ద్యోగులకు రాష్ట్ర సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. ఆర్టీసీ యాజమాన్యంతో చర్చించి ఆర్టీసీ ఉద్యోగులకు 2.5 శాతం డీఏ ప్రకటిస్తున్నట్లు

మిగతా 2 లో





## 138 ఏండ్ల చరిత్ర కలిగిన నిజాం కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్

ప్రకటించిన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్

హైదరాబాద్, మార్చి 07 (తీన్మార్ న్యూస్): 138 ఏండ్ల చరిత్ర కలిగిన నిజాం కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్ వరించింది. ఈ మేరకు శుక్రవారం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ మెయిల్ ద్వారా కళాశాలకు ఏ గ్రేడ్‌ను

మిగతా 2 లో

